తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

ఆదివారం, ఫిబ్రవరి 15, 2026 | సంపుటి-2 సంచిక-57 పేజీలు-10

The Largest Readers Local Digital Daily



తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, ఫిబ్రవరి 15, 2026 | పేజీ-2
The Largest Readers Local Digital Daily

## నర్సాపూర్ మున్సిపల్ పై గులాబీ జెండా ఎగురవేస్తాం

- కార్యకర్తలు లేనిది పార్టీ లేదు..
- ప్రజల తీర్పును స్వాగతిస్తున్నాం..
- మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా
- బీఆర్ ఎస్ పార్టీని గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

6





# హంగ్‌లో పార్టీల జంగ్!

## కింగ్ మేకర్లుగా మారిన స్వతంత్రులు

3

- హంగ్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తులు
- మెదక్, నర్సాపూర్లో కీలకంగా మారిన బిజెపి
- వైస్ చైర్మన్ పదవిపై కన్ను
- ఎమ్మెల్యే గూడెం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరిన ఇస్లాపూర్, ఇంద్రేశం, జిన్నారం స్వతంత్ర అభ్యర్థులు

ఉమ్మడి జిల్లాలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీలో ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య జంగ్ ఏర్పడింది. ఎవరికి వారే స్వతంత్రుల మద్దతు కోరేందుకు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మున్సిపల్ ఫలితాలు అధికార, ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు సమాన స్థాయిలో ఫలితాలు వచ్చాయి. అయితే ఈ ఎన్నికల్లో హంగ్ ఫలితాలు వచ్చిన ఏడు మున్సిపాలిటీల్లో రాజకీయం రసవత్తరం గా మారింది. అవసరమైన మ్యాజిక్ ఫిగర్ రాకపో వడంతో ఓవైపు కాంగ్రెస్, మరోవైపు బీఆర్ఎస్ ఎలాగైనా బల్దియా పీఠాలను దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు సాగిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 19 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగగా కాంగ్రెస్‌కు ఆరు, బీఆర్ఎస్‌కు ఆరు స్థానాలు మెజార్టీ గా గెలుపొందాయి. మిగతా 7 స్థానాల్లో హంగ్ ఏర్పడింది. వీటిలో సంగారెడ్డి జిల్లాలోని జహీరాబా ద్‌లో బీఆర్ఎస్‌కు 15, కాంగ్రెస్ కు 14 వార్డులు గెలుపొందారు. అయితే బీఆర్ఎస్‌కు మ్యాజిక్ ఫిగర్ చేరేందుకు నాలుగు కౌన్సిలర్లు అవసరం. కాంగ్రెస్‌కు ఐదుగురు అవసరం ఉంది. ఇక్కడ బీజేపీకి మూడు, ఎంఐఎం రెండు, స్వతంత్రులు ముగ్గురు కీలకంగా మారారు. ఇక్కడ ఎంఐఎం, స్వతంత్రుల మద్దతు తప్పనిసరిగా మారింది. ఇందుకు ఇరు పార్టీలు ప్రయ త్నాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం వీరంతా క్యాంపులో ఉన్నట్లు సమాచారం.

(ప్రధాన ప్రతినిధి-సిరి న్యూస్)

# పోదామా.. జానపదుల జాతర



- భారీ సంఖ్యలో తరలిరానున్న భక్తులు
- 10 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 16న బండ్ల ఊరేగింపు, 17న రథోత్సవం
- భారీ పోలీసు సిబ్బందితో బందోబస్తు
- పట్టు వస్త్రాలు సమర్పించనున్న ఎమ్మెల్యే రోహిత్ రావు
- నేటి నుంచి మూడు రోజుల పాటు ఏడుపాయల జాతర
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



5

రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వన దుర్గామాత జాతర ఆదివారం (నేటి) నుంచి ప్రారంభం కానున్నది. మహాశివరాత్రి సందర్భంగా ఏటా ఏడుపాయల్లో పెద్దఎత్తున జాతర నిర్వహిస్తారు. ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు కొనసాగే ఈ జాతర జానపదుల సంస్కృతికి అద్దం పడుతుంది. తెలంగాణతో పాటు కర్ణాటక,మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు ఏటా సుమారు 10 లక్షల వరకు వస్తారు. అందుకు తగ్గట్లుగా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఏడుపాయల వనదుర్గామాత ఆలయం, రాజగోపురం, పరిసరాలు విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. లేజర్ లైట్లు ఏర్పాటు చేశారు. నాగ్సాన్‌పల్లి వైపు ఉన్న ఏడుపాయల కమాన్, పోతంశెట్టిపల్లి వైపు రెండో బ్రిడ్జి వైపు ఏర్పాటు చేసిన విద్యుత్ స్వాగత తోరణాలు, దేవతామూర్తుల కటౌట్లు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. రాజగోపురం నుంచి ప్రధాన ఆలయం వరకు భారీ క్యూలైన్ ఏర్పాటు చేశారు. వీఐపీల కోసం ప్రత్యేక క్యూలైన్ ఉంది. ఆలయ పరిసరాల్లో మంజీరా నది తీరంలో భక్తులు స్నానాలు చేయడానికి షవర్లు, దుస్తులు మార్చుకోవడానికి తాత్కాలిక గదులు ఏర్పాటు చేశారు.

- పాపన్నపేట, (సిరి న్యూస్)

## ఏడుపాయల జాతరకు భారీ పోలీసు బందోబస్తు

- ఏడుపాయల జాతరలో సీసీటీవీ నిఘా, కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- క్యూలైన్లు, పార్కింగ్ నిబంధనలు పాటించాలి.
- రాత్రంతా ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పోలీసుల నిఘా
- భక్తులు పోలీసుల సూచనలు పాటించాలి
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు

4



# హంగ్‌లో పార్టీల జంగ్!

- కింగ్ మేకర్లుగా మారిన స్వతంత్రులు
- హంగ్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తులు
- మెదక్, నర్సాపూర్లో కీలకంగా మారిన బిజెపి
- వైస్ చైర్మన్ పదవిపై కన్ను
- ఎమ్మెల్యే గూడెం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరిన ఇస్లాపూర్, ఇంద్రేశం, జిన్నారం స్వతంత్ర అభ్యర్థులు



(ప్రధాన ప్రతినిధి -సిరి న్యూస్) ఉమ్మడి జిల్లాలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీలో ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య జంగ్ ఏర్పడింది. ఎవరికి వారే స్వతంత్రుల మద్దతు కోరేందుకు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మున్సిపల్ ఫలితాలు అధికార, ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు సమాన స్థాయిలో ఫలితాలు వచ్చాయి. అయితే ఈ ఎన్నికల్లో హంగ్ ఫలితాలు వచ్చిన ఏడు మున్సిపాలిటీల్లో రాజకీయం రసవత్తరంగా మారింది. అవసరమైన మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో ఓవైపు కాంగ్రెస్, మరోవైపు బీఆర్ఎస్ ఎలాగైనా బల్దియా పీఠాలను దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు సాగిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 19 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగగా కాంగ్రెస్‌కు ఆరు, బీఆర్ఎస్‌కు ఆరు స్థానాలు మెజార్టీగా గెలుపొందాయి. మిగతా 7 స్థానాల్లో హంగ్ ఏర్పడింది. వీటిలో సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్‌లో బీఆర్ఎస్‌కు 15, కాంగ్రెస్ కు 14 వార్డులు గెలుపొందారు. అయితే బీఆర్ఎస్‌కు మ్యాజిక్ ఫిగర్ చేరేందుకు నాలుగు కౌన్సిలర్లు అవసరం. కాంగ్రెస్‌కు ఐదుగురు అవసరం ఉంది. ఇక్కడ బీజేపీకి మూడు, ఎంఐఎం రెండు, స్వతంత్రులు ముగ్గురు కీలకంగా మారారు. ఇక్కడ ఎంఐఎం, స్వతంత్రుల మద్దతు తప్పనిసరిగా మారింది. ఇందుకు ఇరు పార్టీలు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం వీరంతా క్యాంపులో ఉన్నట్లు సమాచారం. కోహీర్ మున్సిపాలిటీలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ 16 స్థానాల్లో 8 కాంగ్రెస్, ఐదు బీఆర్ఎస్‌కు వచ్చాయి. ఎంఐఎం, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థి ఒక్కొక్క స్థానంలో గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థి మద్దతు కాంగ్రెస్‌కు లభించే అవకాశం ఉందని సమాచారం. ఇదే జరిగితే కోహీర్ కాంగ్రెస్ వశమయ్యే అవకాశం ఉంది. ఇక పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారంలో సైతం హంగ్ రావడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ప్రయత్నాలు సాగిస్తున్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రయత్నాలు సాగిస్తుండగా స్వతంత్రుల మద్దతు కోసం వారిని క్యాంపుకు తరలించినట్లు సమాచారం. మెదక్ మున్సిపాలిటీలో 32 స్థానాలకు బీఆర్ఎస్ 15 గెలువగా, కాంగ్రెస్ 14 స్థానాలను గెలుచుకుంది. అయితే బీఎస్పీ నుంచి గెలిచిన అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంతో రెండు పార్టీల బలాలు సమానమయ్యాయి. ఇక్కడ బీజేపీ 2 వార్డులను గెలవడంతో కీలకంగా మారింది. దీంతో ఎక్స్ అఫిషియో సభ్యుల ఓట్లతో పాటు బీజేపీ మదతు తప్పనిసరిగా మారింది. నర్సాపూర్ మున్సిపాలిటీలో 15 వారులకు గాను ఐదు స్థానాల్లో బీఆర్ఎస్, ఆరు స్థానాల్లో కాంగ్రెస్ గెలిచినప్పటికీ మ్యాజిక్ నంబర్ కోసం బీఆర్ఎస్ విశ్వప్రయత్నం చేస్తోంది. ఇక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఆ పార్టీ ఎమ్మెల్సీల ఎక్స్ అఫిషియో ఓట్లతో ఎలాగైనా చైర్మన్ పీఠం పొందేందుకు ప్రయత్నాలు సాగిస్తుంది. కాంగ్రెస్ కు ఎక్స్ అఫిషియో సభ్యుల బలం లేకపోవడం మైనస్‌గా మారినప్పటికీ నాలుగు స్థానాలు గెలుపొందిన బీజేపీ కీలకంగా మారనుంది.



## బీఆర్ఎస్ లో చేరిన ఇద్దరు స్వతంత్రులు..

పటాన్చెరు నియోజకవర్గంలో హంగు ఏర్పడిన ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీలలో ఒక్కొక్కరు చొప్పున ముగురు స్వతంత్రులు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ ఎల్లకొండ రాహుల్ రెడ్డి, ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు కౌన్సిలర్ సార లావణ్యలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే జిన్నారం మున్సిపల్ లో 9వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన శ్రీలత నాగరాజు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఆకర్షితులై బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం.. కార్యకర్తల కృషితో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

## వైస్ చైర్మన్ కోసం బిజెపి ప్రయత్నం..

ఉమ్మడి జిల్లాలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో ప్రధానంగా జహీరాబాద్, మెదక్ లో బీజేపీ కీలకంగా మారింది. జహీరాబాద్‌లో బీఆర్ఎస్‌కు చైర్మన్ పదవి దక్కేందుకు బీజేపీ మద్దతిస్తే మరో ఒక స్వతంత్ర అభ్యర్థి మదతు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో బీజేపీకి వైస్ చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉంటుంది. అలాగే బీఆర్ఎస్‌కు ఎక్స్ అఫిషియో సభ్యునిగా ఎమ్మెల్యే మాణిక్‌రావు ఓటు కూడా లభించనుంది. మెదక్‌లో సైతం కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చెరి సమానం ఓట్లు రావడం, కీలకంగా బీజేపీ రెండు ఓట్లు ఉండడంతో బీఆర్ఎస్ బీజేపీ మద్దతుకోరే అవకాశం ఉంది. ఇక్కడ కూడా బీజేపీకి వైస్ చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉంది. మరోవైపు కాంగ్రెస్ సైతం జహీరాబాద్‌లో ఎంఐఎం, స్వతంత్రుల మద్దతు కోరి పీఠం దక్కించుకోవాలని చూస్తోంది.



# ఏడుపాయల జాతరకు భారీ పోలీసు బందోబస్తు

- ఏడుపాయల జాతరలో సీసీటీవీ నిఘా, కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- క్యూలైన్లు, పార్కింగ్ నిబంధనలు పాటించాలి.
- రాత్రంతా ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పోలీసుల నిఘా
- భక్తులు పోలీసుల సూచనలు పాటించాలి
- మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్



**పాపన్నపేట్, ఫిబ్రవరి, 14 (సిరి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు జరిగే ఏడుపాయల వనదుర్గ మాత జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. జాతర ప్రాంగణం మొత్తం సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచినట్లు, భక్తుల భద్రత దృష్ట్యా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకుని వెళ్లేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భక్తులు అనుమానాస్పద వస్తువులను తాకవద్దని, పోలీసు సిబ్బంది సూచించిన ప్రాంతాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు. క్యూ లైన్స్ తప్పనిసరిగా పాటించాలని, బారికేడ్స్ దాటి రాకూడదని అన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలని కోరారు. విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించవద్దని హెచ్చరించారు. గొడవలు, తగాదాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, షీ టీమ్స్, మహిళా పోలీసు సిబ్బంది, మఫ్టీ టీమ్స్‌ను మోహరించినట్లు తెలిపారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాత్రి వేళల్లో మఫ్టీ పార్టీలు, క్యూఆర్‌టీ పార్టీలతో, ఫుట్ పెట్రోలింగ్ ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తామని తెలిపారు. దొంగతనాలు, ఇతర అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. భక్తులు నీటి లోతు తెలియని ప్రదేశాల్లోకి వెళ్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయల జాతర బందోబస్తును జిల్లా ఎస్పీ గారి స్వీయ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బందోబస్తులో ఒక అదనపు ఎస్పీ, 4గురు డీఎస్పీలు, 19 మంది సీఐలు, 66 మంది ఎస్ఐలు, 150 మంది ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు, 220 మంది కానిస్టేబుళ్లు, 120 మంది మహిళా పోలీసు సిబ్బంది, 266 మంది హోంగార్డులు, బీడీ టీమ్స్, 9 స్పెషల్ పార్టీలు కలిపి సుమారు 900 మంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. జాతర ప్రాంతాన్ని 4 సెక్టార్లుగా విభజించి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు, భక్తుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ, పోలీసు సిబ్బందికి సహకరించి మహాశివరాత్రి ఉత్సవాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ గారు కోరారు.

## సర్పంచ్ ఫ్లెక్సీ చించిన దుండగులు
# పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**రామాయంపేట, ఫిబ్రవరి 14(సిరి న్యూస్)** రామాయంపేట పట్టణంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక సర్పంచ్ కు చెందిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించి వేసి, ధ్వంసం చేయడం చర్చనీయాంశంగా మారింది.. రామాయంపేట మండలంలోని ఆర్ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ వెంకు గారి ఉమా సంజీవరెడ్డి మహా శివరాత్రి సందర్భంగా పట్టణములోని సిద్దిపేట చౌరస్తా, మెదక్ చౌరస్తా వద్ద మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, నూతనంగా గెలిచిన కౌన్సిలర్ గజవాడ నాగరాజుకు శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం సాయంత్రం ఫ్లెక్సీలు కట్టారు. ఫ్లెక్సీలు కట్టిన అదే రోజు సాయంత్రం కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు సర్పంచ్ ఫ్లెక్సీలు చించి వేసి, ధ్వంసం చేశారు.. ఈ విషయమై సర్పంచ్ భర్త సంజీవరెడ్డి సోదరుడు వెంకట్ రెడ్డి రామాయంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే అధికార పార్టీకి చెందిన ఉమా సంజీవరెడ్డి ఫ్లెక్సీలు చించివేసి ధ్వంసం చేయడం పట్ల పట్టణంలో పలువురు ఈ విషయమై చర్చించుకుంటున్నారు.. ఎవరు చించివేశారనే విషయమై చర్చ జరుగుతుంది. సంజీవరెడ్డికి గిట్టని వ్యక్తులే ఈ పని చేశారని అంటున్నారు. వారు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారని విశ్వాస నీయంగా తెలిసింది

### ఎస్సై బాలరాజు వివరణ..

ఈ విషయమై సిరి పత్రిక విలేఖరి రామాయంపేట ఎస్సై బాలరాజు దృష్టికి తీసుకెళ్లగా ఫ్లెక్సీ ధ్వంసం చేసిన విషయమై తమకు ఫిర్యాదు అందినట్లు తెలిపారు. విచారణ జరుపుతున్నామని, సిసి ఫుటేజ్ పరిశీలిస్తున్న మని తెలిపారు. కోర్టు నుంచి అనుమతి తీసుకొని బాధ్యులపై చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.











# పోదామా.. జానపదుల జాతర



- 10 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 16న బండ్ల ఊరేగింపు, 17న రథోత్సవం
- భారీ పోలీసు సిబ్బందితో బందోబస్తు
- పట్టు వస్త్రాలు సమర్పించనున్న ఎమ్మెల్యే రోహిత్ రావు
- నేటి నుంచి మూడు రోజుల పాటు ఏడుపాయల జాతర

**పాపన్నపేట్, ఫిబ్రవరి, 14 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన ప్రముఖ క్షేత్రం ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయం, మహాశివరాత్రి రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం తరపున మెదక్ జిల్లా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పట్టు వస్త్రాలు సమర్పించి జాతరను ప్రారంభిస్తారు. మహాశివరాత్రి మొదలు కొని మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జాతర జరుగుతుంది. సుమారు పది లక్షల వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. మొదటి రోజు ఉపవాసాలతో అమ్మవారిని కొలుస్తారు, రెండవ రోజు గ్రామల ఆనవాయితీయుల ప్రకారం ఎడ్లబండ్ల ఊరేగింపు నిర్వహిస్తారు. మూడవరోజు అమ్మవారి క్షేత్రంలో మాడ వీధుల గుండా రథోత్సవ కార్యక్రమం జరుగుతుంది. ఇక్కడికి వచ్చే భక్తులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుండి వచ్చి అమ్మవారి దర్శించుకుంటారు. జిల్లా యంత్రాంగం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల ద్వారా పూర్తి ఏర్పాట్లు చేశారు.









# నర్సాపూర్ మున్సిపల్‌పై గులాబీ జెండా ఎగురవేస్తాం

- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**నర్సాపూర్, ఫిబ్రవరి 14 (సిరి న్యూస్)** నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి గెలుపు పత్రాలు అందజేశారు. అభ్యర్థులను కౌంటింగ్ రోజు క్యాంపింగ్ తీసుకెళ్లిన అభ్యర్థులను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కార్యాలయం దగ్గరికి తీసుకోవచ్చు ఆమె సమక్షంలో పత్రాలను తీసుకున్నారు. మూడు పార్టీలకు మెజార్టీ కౌన్సిలర్లు రాకపోవడంతో పార్టీలు తలలు పట్టుకున్నాయి. నర్సాపూర్ లో మున్సిపల్ సీటు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించినందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు బీఆర్ఎస్ అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు రాత్రి పగలు ఎంతో కష్టపడ్డారు కార్యకర్తలు లేనిది పార్టీ లేదు అన్నారు కానీ అనుకున్న మెజార్టీ రాకపోయినా ప్రజలిచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం అన్నారు అధికార పార్టీ అధికారులను అన్ని రకాల ఏకపక్షంగా వాడుకున్నారు అని రకాల ప్రలోభాలకు గురిచేసి మా అభ్యర్థులను కార్యకర్తలను రెండు పార్టీలు కూడా భయభ్రాంతులకు గురి చేశాయి అన్నారు అధికార పార్టీ మద్యం డబ్బులు పంపిణీ చేశారు. మా అభ్యర్థులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను బీఆర్ఎస్ గెలిచిన వార్డులను కాకుండా ఓడిన వార్డులలో కూడా వాగ్దానాలు నెరవేరుస్తామని అభివృద్ధి పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు పట్టణ ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉండి తమ సమస్యలను తెలుసుకొని ఎమ్మెల్యే నిధుల ద్వారా పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ప్రచారంలో అందరు డబుల్ బెడ్ రూమ్ కావాలని అడిగారు త్వరలో లబ్ధిదారులకు పంపిణి చేయుటకు కృషి చేస్తానని కెసిఆర్ నర్సాపూర్ ను మున్సిపాలిటీగా చేయగా కృతజ్ఞతగా పట్టణ



ప్రజలు బీఆర్ఎస్ కి మున్సిపల్ సీటు ఇచ్చారు రెండవ సారి జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కొద్దిగా స్టానాలు తగ్గినప్పటికీ అంతిమంగా నర్సాపూర్ మున్సిపల్ బీఆర్ఎస్ జండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు

# మహాశివరాత్రి వేళ వ్యాపారస్తుల దందా

**మెదక్, సిరి న్యూస్:** పండుగలు వస్తున్నాయంటే మార్కెట్‌లో పండ్ల ధరలు కొద్దిగా పెరగడం సాధారణంగా కనిపిస్తుంటుంది. అయితే అందుకు భిన్నంగా మహాశివరాత్రి పండుగ నేపథ్యంలో పండ్ల ధరలు అమాంతం ఆకాశాన్నంటాయి. ఆదివారం నాడు మహాశివరాత్రి పండుగ నేపథ్యంలో పండ్ల వ్యాపారస్తులు పండ్ల ధరలను అమాంతం పెంచి ప్రజల జేబులను ఖాళీ చేస్తున్నారు. పండ్ల ధరలను వింటున్న ప్రజలు బిక్కమొఖం వేస్తున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో పండ్ల వ్యాపారులు పండుగను సాకుగా పెట్టుకొని ప్రజల జేబులకు చిల్లులు కొడుతున్నారు. మిగతా రోజులలో సాధారణంగా ఉండే పండ్ల ధరలను నేడు వ్యాపారులు రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నారు. అరటి పండ్లు డజన్ రూ.100, పుచ్చపండు రూ.100 నుండి రూ.160, ద్రాక్షపండ్లు కిలో రూ.200, ఆపిల్స్, సంత్ర పండ్లను రూ.100కు 3 చొప్పున విక్రయిస్తున్నారు. అలాగే జామ పండ్లను కూడా కిలో రూ.140 చొప్పున అమ్ముతూ జనాలను నట్టేట ముంచుతున్నారు. ప్రతి శివరాత్రి పండుగ నాడు పండ్లు కొనాలంటేనే భయం వేస్తుందని, ఈ ధరలను నియంత్రించే అధికారులే లేరా అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పండ్ల ధరలను నియంత్రించి న్యాయం చేయాలని కోరుతున్నారు.



## పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో
# స్నేహపూర్వకంగా వ్యవహరించాలి



■ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్

**కొల్చారం, ఫిబ్రవరి 14, (సిరి న్యూస్) :** ఏడుపాయలు నిర్వహిస్తున్న జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన పోలీస్ బందోబస్తును జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా ట్రాఫిక్ నియంత్రణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, క్యూలైన్ల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. జాతర ప్రాంగణం, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, దర్శన మార్గాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని, కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అదేవిధంగా విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, సహనం మరియు బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. భద్రతలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. పరిశీలన అనంతరం అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఏడుపాయల అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



**పటాన్ చెరు, పిబ్రవరి 14, (సిరి న్యూస్) :** పటాన్ చెరు మండలం పోచారం ఔటర్ రింగ్ రోడ్ వద్ద సర్వీస్ రోడ్ లో శనివారం తెల్లవారు జామున రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టి పల్టీలు కొట్టింది. ఈ ఘటనలో ఇంద్రేశానికి చెందిన ఎండి ముజీబుద్దీన్(28) అక్కడికక్కడే మృతి చెందగా, అతని స్నేహితులు అస్లాం, చంద్రశేఖర్, నిత్యానంద్లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షత గాత్రులను మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

■ నాలుగు నెలల క్రితం భర్త మరణంతో మనస్థాపం చెంది

**నర్సాపూర్ ఫిబ్రవరి 14( సిరి న్యూస్) :** భర్త మరణాన్ని తట్టుకోలేక మనస్తాపం చెందిన భార్య చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్ మండలం చిన్న చింతకుంట గ్రామంలో చోటు చేసుకుంది ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన ఆకుల లక్ష్మీ (58) తన భర్త శివ రాములు గత నాలుగు నెలల క్రితం మృతిచెందాడు. భర్త మరణంతో లక్ష్మీ తీవ్ర మనస్తాపానికి గురైంది. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో గ్రామ సమీపంలోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. లక్ష్మి కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల అంతా వెతికారు. చెరువు గట్టు సమీపంలో లక్ష్మి చెప్పులు కనిపించాయి. దీంతో సాయంత్రం చెరువులో గాలించారు. అప్పటికే చీకటి కావడంతో గాలింపు చర్యలు ఆపివేశారు. శనివారం ఉదయం 6 గంటలకు చెరువు వద్దకు వెళ్లి చూడగా లక్ష్మి మృతదేహం ఒడ్డున కనిపించింది ,తన తండ్రి మరణంతో తీవ్ర మనోవేదనకు గురైన తన తల్లి ఆత్మహత్య చేసుకుందని కుమారుడు సాయి తేజ ఫిర్యాదు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు..



## రామాయంపేటలో లోక కళ్యాణార్థం శాంతి యజ్ఞం

**రామాయంపేట, ఫిబ్రవరి 14. (సిరి న్యూస్) :** రామాయంపేట పట్టణంలోని శ్రీ నగరేశ్వర దేవాలయంలో శనివారం నాడు లోక కళ్యాణార్థం శాంతి యజ్ఞం నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి ముందు దేవాలయంలో శాంతి యజ్ఞం తో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం సాయంత్రం ఎదురుకోలు నిర్వహించారు. అలాగే మహా శివరాత్రి పర్వదినం రోజున రాత్రి పదిన్నర గంటలకు శ్రీ పార్వతి సమేత నగేశ్వర స్వామి వారిక కళ్యాణం జరుగుతుందని తెలిపారు. 16వ తేదీ అన్నదానం ఉంటుందన్నారు. కావున భక్తులందరూ సకాలంలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరేశ్వర దేవాలయం కమిటీ అధ్యక్షుడు కందుకూరి శ్రీనివాస్, కార్యదర్శి కొత్త నరసింహులు, కోశాధికారి గుండు సత్యనారాయణ, సంఘ సభ్యులు పల్లెర్ల రమేష్, తోట గగన్, దారం రమేష్, ch వెంకటేశం, కామునిశంకరయ్య, కూర అంజయ్య, తొడుపు నూరి చంద్రమౌళి, తోట విఠల్, అర్వపల్లి రామచంద్రం, ch. రాజు, k.శ్రీనివాస్, మంచికట్ల శ్రీనివాస్, ఎర్రంవిట్టర్, కొత్త నాగరాజు, తోట వెంకటేశం తదితరులు పాల్గొన్నారు



## సర్పంచ్ సొంత డబ్బులతో గ్రామానికి ముఖద్వారం

■ గ్రామ సర్పంచ్ షాబుద్దీన్




**సదాశివపేట. ఫిబ్రవరి 14. (సిరిన్యూస్) :** సదాశివపేట మండలంలోని మిలగిరి పేట గ్రామ సర్పంచ్ షాబుద్దీన్ తన సొంత డబ్బులతో గ్రామానికి ముఖద్వారం నిర్మింప చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ షాబుద్దీన్ మాట్లాడుతూ గ్రామానికి వచ్చేవారికి బోర్డు లేకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతుందని కాబట్టి తన సొంత డబ్బులతో గ్రామానికి ముఖద్వారం నిర్మింప చేయడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధి కోసం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి మరియు టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో నిధులు తీసుకొచ్చి గ్రామంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తానన్నారు. శనివారం గ్రామ ముఖద్వారం సర్పంచ్ షాబుద్దీన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదయ్య, వార్డ్ మెంబర్లు నరసింహారెడ్డి, శ్రీనివాస్, యాదుల్, పెంటయ్య, పంచాయతీ కార్యదర్శి రాములు, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుభాన్ రెడ్డి, సంజీవరెడ్డి, రియాజ్, మహేందర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, టేకురి కిష్టయ్య, రత్నయ్య, మల్లేశం, సంగయ్య, చంద్రయ్య, ప్రభు, నగేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కౌన్సిలర్లు చట్టాలపై అవగాహనతోనే పట్టణాభివృద్ధి సాధ్యం




**పటాన్ చెరు, పిబ్రవరి 14, (సిరి న్యూస్)** : మున్సిపల్ కౌన్సిలర్లు తెలంగాణ మున్సిపాలిటీల చట్టం-2019పై సంపూర్ణ అవగాహన పెంపొందించు కోవడం ద్వారానే తమ వార్డుల అభివృద్ధిని సమర్థవంతంగా సాధించగలరని మెట్టు శ్రీధర్ పేర్కొన్నారు. మున్సిపాలిటీల్లో నిధుల కేటాయింపు, వివక్ష నివారణ, పరిపాలనా పారదర్శకత పై ఆయన పలు కీలక అంశాలను వెల్లడించారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 ప్రకారం ప్రతి పౌరుడికి సమానత్వ హక్కు ఉందని గుర్తుచేస్తూ, మున్సిపల్ వార్డులకు నిధుల కేటాయింపులో పాలక-ప్రతిపక్ష వివక్ష చూపడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం-2019 లోని సెక్షన్ 52 ప్రకారం కౌన్సిలర్లకు తమ వార్డు అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు చేసే హక్కు, అలాగే మున్సిపల్ పరిపాలనలో ఉన్న లోపాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లే అధికారం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే 15వ ఆర్థిక సంఘం నిధులు రాజకీయ ప్రభావం లేకుండా జనాభా ప్రాతిపదికన నేరుగా మున్సిపాలిటీలకు చేరాలని, ఈ నిధుల బదిలీలో 10 రోజులకు మించి జాప్యం జరిగితే వడ్డీతో చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. చట్టంలోని సెక్షన్ 114 మరియు 115 ప్రకారం మున్సిపల్ నిధుల వినియోగంపై కౌన్సిల్‌కు స్పష్టమైన అధికారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజన ధోరణి కింద పర్యావరణ పరిరక్షణ, ఉమ్మడి ఆస్తుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మున్సిపల్ పనుల్లో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం-2005 ఒక శక్తివంతమైన సాధనమని, సెక్షన్ 2(జె)(ఐ) ప్రకారం కౌన్సిలర్లు తమ వార్డులో జరుగుతున్న పనులు, ఫైళ్లు, రికార్డులను ప్రత్యక్షంగా తనిఖీ చేయవచ్చని తెలిపారు. ఒకవేళ నిధుల కేటాయింపులో వివక్ష ఎదురైతే, కౌన్సిల్ సమావేశాల్లో తీర్మానాలు చేసి అధికారికంగా రికార్డు చేయాలని, అవసరమైతే ఆర్టికల్ 226 ప్రకారం హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటిషన్ ద్వారా న్యాయం పొందవచ్చని ఆయన సూచించారు. రాజకీయ పక్షపాతం వీడి, చట్టబద్ధ హక్కులతో బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే పట్టణ ప్రగతి సాధ్యమని మెట్టు శ్రీధర్ పిలుపు నిచ్చారు.



## మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్

**గుమ్మడిదల, ఫిబ్రవరి 14 ( సిరి న్యూస్)** : పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు యువ నాయకులు కరుణాకర్ గౌడ్ తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు జాగర సమయంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యువతను ఉత్సాహ పరిచే విధముగా మహాశివరాత్రి రోజు ఈ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. 8వ వార్షికోత్సవ క్రికెట్ పోటీలని తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే జట్లు సాయంత్రం 5 గంటల వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ టోర్నమెంట్ ఆర్గనైజర్లుగా నరేష్, రాజశేఖర్ , రాకేష్, రవి, భీకరం దాస్ ,అంజన్ గౌడ్ , సురేశ్, సాయి, హరీష్, ఆశు, జగదీష్, అరవింద్, విజయ్ వివరిస్తున్నారని తెలిపారు. యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

### నేటి నుండి రెండు రోజులపాటు

## చల్మనాయగుట్టలో శివరాత్రి మహోత్సవం



**మనోహరాబాద్, ఫిబ్రవరి 14. సిరి న్యూస్** : మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకని నేటి నుండి రెండు రోజులపాటు చల్మనాయ గుట్టలో జాతర ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెట్ల గౌరవం గ్రామ సర్పంచ్ దివ్య శ్రీహరి గౌడ్ తెలిపారు. ఇందుకోసం చల్మనాయ గుట్టను రంగులు, సున్నాలతో ముస్తాబు చేస్తున్నారు. మహాశివరాత్రి ని పురస్కరించుకొని ఆదివారం ఉపవాసాల విరమణ తో పాటు అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. సోమవారం శివునికి రుద్రాభిషేకం తోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. గ్రామంలో ఇంటింటికి మహిళలు ఎల్లమ్మ తల్లికి బోనాల ఊరేగింపు నిర్వహిస్తారని తెలిపారు.

## వార్డు ప్రజలకు రుణపడి ఉంటా

- **12వ వార్డు కౌన్సిలర్ పులి మామిడి మమత రాజు**



**సదాశివపేట. ఫిబ్రవరి 14. (సిరిన్యూస్)**: సదాశివపేట పట్టణంలోని మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 12 వార్డు తరపున పోటీ చేసిన నన్ను భారీ మెజారిటీతో గెలిపించిన 12 వ వార్డు ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పులిమామిడి మమత పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేశారు. వార్డు ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. రానున్న రోజుల్లో మన వార్డును మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తనయుడు పులి మామిడి మనోజ్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలందరూ కలిసి భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో 12 వ వార్డు ప్రజలు, అభిమానులు, మైనారిటీ సోదరులు, పి ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

### బీహెచ్ఇఎల్ ఆలయంలో

## మాజీ ఎమ్మెల్సీ కవిత పూజలు



**రామచంద్రాపురం(సిరి న్యూస్ 14)**: బిహెచ్ఇ హెల్ లోని శ్రీకృష్ణ ఆలయంలో, లక్ష్మినరసింహా ఆలయంలో మాజీ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం 8గంటల సమయంలో శ్రీ కృష్ణ భగవానుడి ఆలయానికి చేరుకున్న కవితకు తెలంగాణ జాగృ తి రాష్ట్ర కార్యదర్శి ఇరిగిజ్జ మురళీకృష్ణ తదితరులు స్వాగతం పలికారు. కృష్ణుడి ఆలయ ఆవరణలోని మండపంలో కవిత ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కవితకు తీ ర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం కవిత ప్రక్కనే ఉన్న లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, ఎల్లయ్య, జాగృతి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాగ్నోస్పేస్ కాంపిటీషన్‌లో ప్రతిభచాటిన 'ఆరిజిన్' విద్యార్థులు

- స్టెమ్ స్ట్రక్షర్ అండ్ మెకానికల్ డిజైన్ క్యాటగిరిలో అవార్డు

**రామచంద్రపురం(సిరి న్యూస్ 14):** కాగ్నో స్పేస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాగ్నో క్వస్ట్ 2025-26 పోటీలలో స్టెమ్ స్ట్రక్షర్ అండ్ మెకానికల్ డిజైన్ క్యాటగిరిలో పటాన్‌చెరుకు చెందిన ఆరిజిన్ సీబీఎస్‌సీ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి అవార్డు పొందారు. శనివారం మాదాపూర్ ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన మల్టీ స్టేట్ రోబోటిక్స్ అండ్ స్టెమ్ కాంపిటీషన్ పోటీలలో ఆరిజిన్ స్టూడెంట్స్ తమ నైపుణ్యాన్ని చాటారు. దాదాపు 200 స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్న కాగ్నో క్వస్ట్‌లో స్టెమ్ స్ట్రక్షర్ అండ్ మెకానికల్ డిజైన్ క్యాటగిరిలో ఆరిజిన్ పాఠశాల విద్యార్థులు మెరిట్ అవార్డును గెలుచుకున్నారు. ఈ ప్రతిభా పోటీలు మొత్తం ఐదు క్యాటగిరిలో జరుగగా, ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా నిర్వాహకులు ఇచ్చిన మెటిరియల్స్‌తో తక్కువ సమయంలో టాస్క్ పూర్తి చేసిన విద్యార్థులను గుర్తించి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆరిజిన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ తక్కెలపల్లి ప్రమోద్ మాట్లాడుతూ మా పాఠశాలలో రీసెర్చ్ మెథడ్స్ డెవలప్‌మెంట్‌తో పాటు రోబోటిక్స్, ఇతర భవిష్యత్ టెక్నాలజీలపై విద్యార్థులకు అవగాహణ కల్పిస్తున్నామని, కాంపిటేటివ్ ఫ్లాట్‌ఫాంలను డెవలప్ చేస్తున్నామని తెలిపారు. ఉత్తమ విద్యా ప్రమాణాలతో పాటు విద్యార్థులను భావి భారత శాస్త్ర వేత్తలుగా తీర్చిదిద్దే విధంగా ఆరిజిన్ విద్యా బోధన కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే ఆరిజిన్ స్టూడెంట్స్ స్టేట్, నేషనల్ లెవెల్ కాంపిటేటివ్ పోటీలలో తమ ప్రతిభను నిరూపించారని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆరిజిన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ తక్కెలపల్లి ప్రమోద్, డైరెక్టర్ అర్చన, ప్రిన్సిపాల్స్, సిబ్బంది ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు.






# గులాబీ గూటికి ఇద్దరు స్వతంత్ర కౌన్సిలర్లు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, ఫిబ్రవరి 14, (సిరి న్యూస్):** ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో స్వతంత్ర అభ్యర్థులుగా విజయ సాధించిన ఇద్దరు కౌన్సిలర్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని 10 వ వార్డు కౌన్సిలర్ ఎల్లకొండ రాహుల్ రెడ్డి, ఇంద్రేశం మున్సిపల్ పరిధి లోని 2వ వార్డు కౌన్సిలర్ సార లావణ్యలకు గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఆకర్షితులై బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం, కార్యకర్తల కృషి తో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.



# నేడు శంకర్ తండాలో
# బోగ్ బండార్ అన్నదాన కార్యక్రమం



**శివంపేట్ ఫిబ్రవరి 14 ( సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తాండ గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తాండ పెద్దలు యువకుల సమక్షంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గిరిజన సోదరులు తెలిపారు. ఈ సందర్భంగా బాలు నాయక్,గిరిజన సోదరులు మాట్లాడుతూ లంబాడీల్లో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. ప్రజల మేలు కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారు. వీటిలో ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం వంటివి ప్రధానమైనవి. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ, హితబోధ చేశారు. దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారు. ఊరికి దూరంగా అడవిలో స్థిరమైన తండా వ్యవస్థను పటిష్ఠంగా నిర్మాణం చేశారు. మూఢనమ్మకాలు, హింస, మద్యపానం మొదలైన వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని ఆయన బంజారాలకు హితోపదేశం చేశారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు.1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని రాంజీనాయక్ తండాలో జన్మించారు సేవాలాల్. తండ్రి భీమానాయక్, తల్లి ధర్మిణి బాయి సేవాలాల్ పశువులను మేపడానికి వెళ్లే వారు. తల్లి తనకిచ్చిన చద్దిని ఆకలితో ఉన్నవారికి పెట్టి, అడవిలో దొరికే బంకమట్టితో రొట్టెలు చేసి తినేవారాయన. ఈ విచిత్ర ప్రవర్తన తల్లితండ్రులకు, తండాలోని ప్రజలకు ఆశ్చర్యం కలిగించేది. ఆకలితో ఉన్నవాడికి అన్నం, దాహంతో ఉన్నవాడికి మంచి నీళ్ళు ఇవ్వాలని, దారి తప్పిపోయి ఆగమవుతున్న వారికి మంచి మార్గం చూపించాలని, సహాయం కోరిన వారికి అండగా ఉండాలని, ఏడుస్తూ కూర్చుంటే ఉన్నతులు కాలేరని... ఎన్నో జీవిత సత్యాలను తెలియజేశారు. క్షణంలోనే మన మాటలు ఏ ఖండాంతరాలకైనా చేరిపోతాయని, నీళ్ళను సైతం డబ్బుతో కొనాల్సిన రోజు వస్తుందని, ఎడ్లు లేకుండానే బండ్లు నడుస్తాయని... నేడు మన అనుభవంలో ఉన్న సెల్ఫోన్, నీళ్లు, వాహనాలను గురించి ఆనాడే సేవాలాల్ చెప్పారు. ఈయన మహిమలపై అనేక కథనాలున్నాయి. బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహరాజ్ జీవితం యావత్ సమాజానికి ఆదర్శప్రాయం. గోర్బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలి, సేవాలాల్ విగ్రహాన్ని పార్లమెంట్లో ప్రతిష్ఠించాలి, ఈయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి. సేవాలాల్ జయంతి రోజైన ఫిబ్రవరి 15ను సెలవు దినంగా ప్రకటించి, జయంత్యుత్సవాలు నిర్వహించాలని బంజారాలు కోరుతున్నారు. ఈ సందర్భంగా శంకర్ తండాలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గిరిజన సోదరులు విజ్ఞప్తి చేశారు.

# కౌన్ బానేగా మున్సిపల్ కా బాద్షా?

- మెదక్ మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరనుందా !
- చైర్మన్ పీఠానికి ఆ నలుగురు గురి






**మెదక్ ఫిబ్రవరి 14(సిరిన్యూస్):** మెదక్ మున్సిపల్ పీఠానికి కాంగ్రెస్ పార్టీ గురిపెట్టినట్లు ఇట్టే తెలిసిపోతుంది.చైర్మన్ పదవికి పలువురు పోటీ పడుతున్నాట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మెదక్ చైర్మన్ రిజర్వేషన్ బీసీ మహిళా కావడంతో పోటీ తీవ్రంగా కనిపిస్తుంది. అందులో 24వ వార్డు అభ్యర్థి కానుగు భూపతి రాజు సతీమణి రాధిక, 15 వ వార్డు అభ్యర్థి దొంతి నరేష్ గౌడ్ మాతృమూర్తి 14వ వార్డు అభ్యర్థి దొంతి లక్ష్మి, చింతల నర్సిములు కోడలు,10 వ వార్డు అభ్యర్థి లక్ష్మి స్వరాగిణి, మరియు 06 వ వార్డు అభ్యర్థి కొడకంటి హరిత లు ఆశిస్తున్నట్లు తెలుస్తుంది..వీరిలో అధిష్టానం ఆశీస్సులు ఎవరికో నని పలువురు అభిప్రాయపడుతున్నారు.ముఖ్యంగా ఎన్నికలకు ముందు మాకే చైర్మన్ పదవి వస్తుందని ఆ అభ్యర్థులు చాలా కష్టపడి గెలిచారు.కాంగ్రెస్ పార్టీ కి సరైన కోరం లేకపోవడంతో 17 వ వార్డు బిఎస్పీ అభ్యర్థిగా గెలిచిన బుజిరంపేట అరుణ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో హంగ్ ఏర్పడింది.మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు చొరవ తో బీజేపీ అభ్యర్థులు సపోర్ట్ చేసే అవకాశం మెండుగా కనిపిస్తుంది.ఆదినుండి





ఎమ్మెల్యే అనుచరుడిగా ఉండి రెండు సీట్లు గెలిపించుకున్న నరేష్ గౌడ్ అమ్మకు కావాలని పట్టు పట్టినట్లు తెలుస్తుంది.ముందు నుండి చైర్మన్ కానుగు రాధిక అని మెదక్ లో ప్రచారం జరిగింది. చైర్మన్ పదవి ఇస్తానంటేనే పార్టీ మారిందని చింతల నర్సింలు కోడలును బరిలో ఉంచినట్లు వినికిడి, ఎమ్మెల్యే ఎన్నికలలో ఎమ్మెల్యే రోహిత్ రావు సతీమణి కి కొడకంటి హరిత వెన్నంటే ఉండి కష్టపడ్డారు. కనుక అధిష్టానం ఎవరికీ అవకాశం కల్పిస్తుందో మైనంపల్లి ఆశీస్సులు ఎవ్వరికో వేచి చూడాల్సిందే..మరి?

## పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఐటీ సేవలు




**మెదక్ ఫిబ్రవరి,14(సిరిన్యూస్) :** పిఆర్టియు టీఎస్ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సౌకర్యార్థం ఐటీ సేవలను ప్రారంభిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధ్యక్షులు మేడి సతీష్ రావు తెలిపారు. శనివారం జిల్లా కార్యాలయంలో ఐటీ సేవలను ప్రారంభించి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సౌకర్యం కొరకు ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి పిఆర్టియు భవన్లో ఐటీ సేవలు కొనసాగుతయాని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, మహేష్ కుమార్, శ్రీనివాస్, కరుణాకర్, రామకృష్ణ, వీరేందర్, శంకర్ రెడ్డి, గంగారం వెంకటేష్, రఘు బాబు, రాజు, సిద్దు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేయడమే లక్ష్యం

- వరిగుంతం గ్రామ సర్పంచ్ పుట్లగళ్ల మోహన్



**కొల్చారం ఫిబ్రవరి 14 (సిరి న్యూస్):** కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలోనూతనంగా ఎన్నికైన సర్పంచ్ పుట్లగళ్ల మోహన్ శనివారం మొట్టమొదటి గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ తాగునీటి సమస్య పారిశుద్ధ్య కార్మికులతో మురికి కాలువలు తీయించడం విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు తదితర అంశాలపై సర్పంచ్ పుట్లగళ్ల మోహన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళాలు



**మునుపల్లి పిబ్రవరి 14 (సిరి న్యూస్):** మండల పరిధిలోని కంకోల్ , ముగుదంపల్లి గ్రామ శివారులోని, జాతీయ రహదారి పక్కన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయానికి నిర్మాణానికి భక్తులు విరాళాలు అందించారు.సదాశివపేట నివాసులైన సిందోల్ అనుప్రియ ప్రశాంత్ కుమార్ దంపతులు ఆలయానికి విద్యుత్ సంబంధిత సామగ్రి లైట్లు, ఫ్యాన్లు, బల్బులు,ఎలక్ట్రానిక్ వస్తువులు విరాళంగా సమర్పించారు. అదే విధంగా ముగుదంపల్లి నివాసురాలు ఎంపల్లి జయమ్మ రూ.11,000 నగదు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చల్మెడ వీరన్న, బాయికాడి ఈశ్వరయ్య, చెల్లిమెడ వీరన్న, ఎంపల్లి నాగిశెట్టి, సంగమేశ్వర్, వేంపల్లి చంద్రశేఖర్, రామ్ బాబ్రీ, మరిపల్లి మల్లప్ప, రామ్ రాసన్న, రామ్ వీరన్న, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.